నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 10, అక్టోబర్ 2023 పేజీలు: 04

## పాలకుర్తిలో కాంగ్రెస్, బీజేపీకి
# భారీ షాక్

- మంత్రులు కేటీఆర్, దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు..

తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 09: మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మిగతా 2లో..




## దయన్నను లక్ష ఓట్ల
# మెజార్టీతో గెలిపిస్తం..

- కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం అయినట్టే..
- ప్రజలు మంచి మనసుతో ఆలోచించి ఓటు వేయాలి..
- పాలకుర్తి సభలో మంత్రి కేటీఆర్..

తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 09:

పట్టణ కేంద్రంలో జరిగిన పాలకుర్తి నియోజకవర్గం సంక్షేమ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి, బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. కేటీఆర్ దయాకర్ రావుని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపిస్తం అన్నారు. ఇక నేను వెళ్లొచ్చా... దయన్నను గెలిపిస్తమన్న రాష్ట్ర నియోజవర్గ ప్రజలకు ధన్యవాదాలు. కేసిఆర్‌కు లెక్క కుదిరింది. ఇక 6 మనకు అచ్చొచ్చిన సంఖ్య కేసిఆర్ ముద్దుగా మూడోసారి ముఖ్య మంత్రి అయినట్లే. మనసుతో అలోచించి ప్రజలు ఓటు వేయాలి. తొమ్మిదిన్నర ఏళ్ల కిందట ఎట్లున్నది? మిగతా 2లో..





## కనకాల మైసమ్మ అమ్మవారికి
# ప్రత్యేక పూజలు

- దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, గువ్వల బాలరాజు దంపతులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 9:

అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండల పరిధిలోని జమ్మికుంట సమీపంలో ఉన్న కనకాల మైసమ్మ మిగతా 2లో..

## అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో
# సస్యశ్యామలం

- అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ వ్యయం రూ.1534.50 కోట్లు
- 57 వేల 200 ఎకరాలకు సాగునీరు
- అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 9:

అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో నియోజకవర్గమంత సస్యశ్యామలం అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని మిగతా 2లో..

# దయన్నను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపిస్తం









(మొదటిపేజీ తరువాయి..)

ఇవ్వాళ ఎట్లున్నది? ఆలోచించండి. సంక్షేమం, అభివృద్ధి, సాగు నీరు, తాగు నీరు ఏ విధంగా ఉన్నాయి? ఆలోచించండి. దేశంలో రెండున్నర శాతం జనాభా ఉన్న రాష్ట్రం 30 శాతం అవార్డులు కొడుతున్నది. ఇదంతా ఉత్తిత్తిగా వస్తుందా? సీఎం కేసిఆర్ డైరెక్షన్, మంత్రి ఎర్రబెల్లి కృషితో తెలంగాణ ఇదంతా సాధించింది. సీఎం కేసిఆర్ స్ఫూర్తిగా నిలిచారు. ఒకప్పుడు ఒక గంగాదేవి పల్లి మాత్రమే ఆదర్శ గ్రామంగా ఉంటే, ఇవ్వాళ రాష్ట్రంలో గ్రామాలన్నీ ఆదర్శంగా మారాయి. గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలు కలిగాయి. ట్రాక్టర్, ట్రాలీ, డంపింగ్ యార్డ్ వంటివెన్నో వచ్చాయి. ఒకప్పుడు కరెంటు వస్తే వార్త, ఇవ్వాళ తెలంగాణలో కరెంటు పోతే రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తుంటే, ఒక అనుమానపు పక్షి, ఎంపీ ఏదేదో మాట్లాడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లకు బంపర్ ఆఫర్ ఇస్తున్న పాలకుర్తిలో కరెంటు వైర్లు పట్టుకోండి.. కరెంటు ఎట్లుందో తెలుస్తుంది. తెలంగాణకు పట్టిన పీడ పోతుంది. నాడు ఎంత ఘోరంగా పరిస్థితులు ఉండే. ఇవ్వాళ ఎట్లున్నది. ఇంటింటికి నీళ్ళు ఇస్తా, ఇవ్వక పోతే ఓట్లు అడగను అనే దమ్ము ఎవరికి ఉంది? ఒక్క కేసిఆర్‌కు తప్ప మంచినీళ్లు ఇవ్వాలని, సాగు నీరు ఇవ్వలేదు, పెన్షన్లు ఇవ్వలేదు. సంక్రాంతికి గంగిరెద్దుల వాళ్ల లాగా వస్తున్నారు. రూపాయలు సరిపోతలేవని, డాలర్లు తో వస్తున్నారు. దయాకర్ రావు కావాలా? చుట్టపు చూపుగా వచ్చే అమెరికా వాళ్ళు కావాలా? తేల్చుకోండి. ఇస్తే వద్దనకుండా మంచిగా తీసుకోండి. ఓటు మాత్రం కారు గుర్తుకు వేయండి. విమానం, ప్రమాణం, వదిలేయాలి ఓటు మాత్రం కారుకే వేయాలి. కోటి మందికి కెసిఆర్ కిట్లు ఇస్తున్నందుకు. 70 లక్షల మంది రైతులకు రైతు బంధు ఇస్తున్నందుకు. సర్కారు దవాఖానకు పోతే, సుఖ ప్రసవాలు జరుగుతున్నాయి. ఏడాదికి 8,500 కోట్ల ఖర్చుతో అవాస స్కూల్స్, కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ లాంటి పథకాలు ఇస్తున్నాం. 60 ఏళ్ల చావగొట్టిన కాంగ్రెస్ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటున్నది.. కాంగ్రెస్‌కు ఓటు వేస్తామా? రైతు బంధు దయాకర్ కాంగ్రెస్ రాబందులు ఉన్నారు. మంచినీరు కన్నీరు కారు బేకారు ఇప్పటిదాకా ఇచ్చింది కేసిఆర్ రేపు వచ్చేది, ఇచ్చేది కేసిఆర్ మాత్రమే మీకు అపతి సంపతిలో ఆదుకునే దయాకర్ రావు ఇది రాష్ట్ర తల రాతను మార్చే ఎన్నిక సీఎం కెసిఆర్ సీఎం అయ్యే ఎన్నిక మన పార్టీ జాతీయ స్థాయికి ఎదిగే ఎన్నిక మన ఖ్యాతి ఢిల్లీ కి చేరే ఎన్నిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గాన్ని వేల కోట్లతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన కాంగ్రెస్ నాయకులు మూర?ంగా మాట్లాడుతున్నారు..వాళ్లు ఇవ్వాళ వచ్చి, రేపు పోయే వాళ్ళు వాళ్ళ మాయ మాటలు నమ్మొద్దు సీఎం కేసిఆర్, కేటీఆర్ ల దయవల్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన మీ ఆశీర్వాదంతో, సీఎం కెసిఆర్, కేటీఆర్ ల దయ వల్ల నేను పని చేసి, అనేక అవార్డులు గెలుచుకున్న ప్రజలకు మంచి పేరు తెచ్చిన. నేను తెచ్చుకున్న విద్య, వైద్యం, సాగు నీరు, తాగు నీరు, అభివృద్ధి, సంక్షేమం అన్నీ చేశాను. ఇంకా చేస్తాను..ఇప్పటికే 6 సార్లు గెలిచిన, ఒకసారి ఎంపీగా గెలిచిన. ఇప్పుడు పోటీ చేయాలా? వద్దా? మీ అందరి అభిమానంతో మళ్ళీ పోటీ చేస్తా, గెలుస్తా కేటీఆర్ మా పాలకుర్తి ఉద్యమ గడ్డ, ఇక్కడి నేతలు కొందరికి తగిన గుర్తింపు రాలేదు. కనీసం 10 మంది నాయకులకు రాష్ట్ర స్థాయి పదవులు ఇప్పించాలి. అంతకుముందు తొర్రూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి సభా వేదిక వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర భారీ ఎత్తున బైక్ ర్యాలీ జరిగింది. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎంపీలు ఒద్దిరాజు రవిచంద్ర, పసునూరి దయాకర్, మాలోత్ కవిత, జెడ్పీ చెర్మన్లు బిందు,గండ్ర జ్యోతి, సుధీర్ కుమార్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, ఎమ్మేల్యేలు రెడ్యా నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎన్. సుధాకర్ రావు, రాష్ట్ర చైర్మన్లు, ఉమ్మడి జిల్లా నాయకులు, పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నేతలు, ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన అశేష ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కనకాల మైసమ్మ అమ్మవారికి

# ప్రత్యేక పూజలు

(మొదటిపేజీ తరువాయి..)

అమ్మవారి ఆలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు, ఆయన సతీమణి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సోమవారం కనకాల మైసమ్మ ఆలయానికి చేరుకొని ఎమ్మెల్యే దంపతులు స్వామి వారికి పళ్ళు, పూలు, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమ మహోత్సవంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఉప్పునుంతల మండల కేంద్రంలోని నిర్మించిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ...... నేడు అచ్చంపేట పట్టణంలో మంత్రి కేటీఆర్ ప్రగతి నివేదిక భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల నుండి ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నేతలు, యువకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో రావాలని కోరారు. మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన నిర్వహించుకోబోతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. నల్లమల్ల రైతులు, ప్రజల చిరకాల వాంఛ నెరబోతుందని నేరబోతుందన్నారు.





## పాలకుర్తిలో కాంగ్రెస్, బీజేపీకి

(మొదటిపేజీ తరువాయి..)

పార్టీ సీనియర్ నాయకులు పెరేటి యాకూబ్ రెడ్డి గారు, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి తొర్రూరు పట్టణ కేంద్రం లోని రెండవ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూనం రోజా ప్రభుదాస్ వారి తనయుడు కాంగ్రెస్ యువజన విభాగం సీనియర్ నాయకులు తూనం శ్రావణ్ లు మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, ఎర్రబెల్లి దయాకర్ రావు గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు.





### అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో

# సస్యశ్యామలం

(మొదటిపేజీ తరువాయి..)

ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలో పైలాన్ ప్రాజెక్టుకు వేద మంత్రోచ్ఛాల మధ్య ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. అచ్చంపేట ప్రాంతానికి సాగునీరు అందించే అచ్చంపేట ఇరిగేషన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన, పైలాన్‌ను జిబిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ గువ్వల అమల కలిసి ఎమ్మెల్యే గువ్వల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ.. అచ్చంపేట నియోజకవర్గానికి రూ.1534.50 కోట్లు, 57 వేల 200 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపాడు. అచ్చంపేట నియోజకవర్గం ప్రతి ఎకరానికు, గుంటకు సాగునీరు అందించడానికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. అచ్చంపేట ప్రజలు, రైతులు లను దృష్టిలో పెట్టుకొని ఎన్నో ప్రయత్నాలు చేసి ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో సాధించినటువంటి అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ శంకుస్థాపనకు ముఖ్యమంత్రి, మంత్రి కేటీఆర్ ను అచ్చంపేటకు రప్పించి వారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించాలనే తన కోరిక ఉన్నదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అనువార్య కారణాల వల్ల రాకపోవడంపై ఒకరకంగా నెరవేరక పోయినప్పటికీ నేనే శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్నానంటే నిజంగా చాలా తక్కువ మందికి అదృష్టం దక్కుతుందని ఆ అదృష్టం నాకు రావడం గొప్ప సంకేతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. కష్టపడి సాధించినటువంటి అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాత ప్రభుత్వమే తెలియపరిచిందనీ, ఇది ఎమ్మెల్యే కృషివల్లే ఈ ప్రాజెక్టు సాధ్యమైందని ప్రభుత్వం తెలిపినట్లు వివరించారు. ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రాజెక్టుల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించినట్లు తెలిపారు. అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గమంతా రైతుల పంట పొలాలు పచ్చబడతాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహా గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శైలజ విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు రమేష్ రావు, బాలరాజ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి



- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను అధికారులు నిర్వహించాలి
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు
- ప్రతి జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి




**మహబూబాబాద్-నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 09:**

భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పి జి.చంద్రమోహన్ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు, వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.


నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాత పూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు

ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, ఓటింగ్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలని అన్నారు. అనతరం జిల్లా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని, ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జెడ్ పి సీఈఓ రమాదేవి, డిఆర్డిఎ పి డి సన్యాసయ్య ఆర్డీఓ లు రెవెన్యూ డివిజన్ అధికారులు అలివేలు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ పవన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎర్రబెల్లి శంకుస్థాపన

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 09:**

పట్టణ కేంద్రంలోని కేటిఆర్ రాకతో... 200 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయాలి,కానీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో శంకుస్థాపన చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగమాగం ఎన్నికల కోడ్ పడకముందే శంకుస్థాపన చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో సుమారు 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,జిల్లా కలెక్టర్ శశాంక. ఈరోజు పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు కు కేటీఆర్ పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు చేయాల్సి ఉండగా ఎన్నికల నోటిఫికేషన్ పడుతున్న నేపథ్యంలో ముందస్తుగా శంకుస్థాపనలు మంత్రి ఎర్రబెల్లి చేశారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ..సాయంత్రం తొర్రూర్ లో జరిగే బహిరంగ సభలో మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు నాలుగు గంటలకు హాజరై మనకు భవిష్యత్తులో అభివృద్ధి పథకాలు వివరించడం, రాబోయే ఎన్నికల మేనిఫెస్టోను గురించి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు,ప్రజలు, పాల్గొన్నారు.



# బొమ్మకల్లులో బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ కార్యకర్తలు

**నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్09 పెద్దవంగర ప్రతినిధి:**

మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి దీపిక ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సోమనరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక రకాల సంక్షేమ పథకాలను గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలంతా లబ్ధి పొందారని, గ్రామాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంతో అభివృద్ధి చేశాడని బొమ్మకల్లు గ్రామంలో దళితులకు మూడే ఎకరాలు, ఇల్లులేని పేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూములు అందాయని ఈ సందర్భంగా పేర్కొన్నాడు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో గ్రామాలన్నిటిని బాగు చేస్తున్నాయని గ్రామాలలో పేద కుటుంబాలను ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడి పేద కుటుంబాలను ఆదుకుంటున్నాయని రానున్న రోజులలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వము చేపడుతుంది అని దీనివల్ల గ్రామాలలో పేదరికమే లేకుండా పోతుందని అనేక రకాలుగా అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. అప్పుడో ఇప్పుడో ఎప్పుడో ఒకసారి గ్రామాల్లో తిరుగుతూ వాళ్ల అవసరం కోసం ఎన్నో మాయమాటలు చెప్పుకుంటూ తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ వాళ్ళ మాటలు ప్రజలు ఎవరు నమ్మరు అని రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి కాబట్టి ప్రజలంతా బిఆర్ఎస్ ప్రభుత్వం వైపే ఉంటారని కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను పార్టీని గానీ వాళ్ళను గాని పట్టించుకోరని రానున్న రోజులలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధిక మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని ఆయన ఈ సందర్భంగా మాట్లాడాడు. పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాకు తెలియకుండానే మమ్మల్ని వాళ్లకు సంబంధించిన గ్రామ కమిటీలలో పేర్లు రాశారని ఇది సరైనది కాదు అని పార్టీని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు మేము కాంగ్రెస్ పార్టీలో చేరలేదని అసలు దానికి సంబంధించిన మీటింగులకు కానీ కమిటీలకు గాని మేము హాజరు కాలేదు మాకు ఆ పార్టీలోకి పోయే అవసరం లేదని మాకు ఊహ తెలిసినప్పటి నుంచి మేము టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని ఇకముందు కూడా టిఆర్ఎస్ పార్టీలోనే ఉంటామని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తున్న పార్టీకి సరైన బుద్ధి చెబుతామని మళ్లీ పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు ని అధిక మెజార్టీతో గెలిపించడానికి అహర్నిశలు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు వట్టి అబద్ధపు మాటలని బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# నేటి నుంచి ఎన్నికల కోడ్ వర్తిస్తుంది

- నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్
- నవంబర్ 10 వరకు నాటినేషన్లు స్వీకరణ
- నవంబర్ 13న నామినేషన్లు పరిశీలన
- నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు
- నవంబర్ 30వ తేదిన ఎన్నికలు
- డిసెంబర్ 3వ తేదిన కౌంటింగ్ నిర్వహించునని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్,నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 09:**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో వచ్చినందున నేటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక అన్నారు. జిల్లాలో డోర్నకల్-101, మహబూబాబాద్-102, నియోజకవర్గాలకు నవంబర్ 30న సార్వతిక ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శశాంక తెలిపారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ఎన్నికల కోడ్ ప్రకటించిన్నందున తక్షణమే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమాళి అమలు అవుతున్నందున సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్పి చంద్రమోహన్ తో కలిసి ప్రాతికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ రోజు నుండి అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని, నిర్వహించాల్సివస్తే తప్పనిసరిగా ముందస్తుగా లిఖిత పూర్వకంగా అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారుల అనుమతులు పొందాలని తెలిపారు. కలెక్టరేట్ నందు 24/7 కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి, సోషల్ మీడియా బృందాలు పనిచేస్తాయని తెలిపారు. ఇప్పటి నుండి రెండు నియోజకవర్గాలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ , వీడియో సర్వేలెన్స్ బృందాలు పనిచేస్తాయని అన్నారు. జిల్లాలో మొత్తం 4 లక్షల 59 వేల 919 మంది ఓటర్లు ఉన్నారని ఇందుకు గాను 539 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామని ఇందులో 232531 స్త్రీలు, 227327 పురుషులు, 61 ఇతరులు ఉండగా 340 సర్వీసు ఓటర్లు, 18 మంది ఉన్నారని తెలిపారు. 18 నుండి 19 సంవత్స రాల వయసు గల వారు 15803 మంది ఉన్నారన్నారు. జిల్లాలో 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు 6594 మం ది, 13216 ఉన్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి మహిళలకు 5, యువతకు 1, వృద్ధులకు 1 చొప్పన పోలిం గ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 539 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 74 సమస్యాత్మక, 465 పోలింగ్ నార్మల్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. సమస్యాత్మక కేంద్రాలలో పోలీసు బందోబస్త్ తో పాటు మైక్రో అబ్జర్వర్స్ పరిశీలిస్తారని తెలిపారు. జిల్లా పరిహద్దుల్లో చెక్ పోస్టులు ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలు పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో సార్వతిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు ముందస్తుగా సమావేశాలు నిర్వహించామని, నోడల్ అధికారులను, సర్వేలెన్స్, ఫ్లైయింగ్ స్కాడ్స్ను, సిబ్బందిని నియమించామని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులపై ఇప్పకే పలుధపాలు శిక్షణ, సమావేశాలు నిర్వహించామని జిల్లాల ఎన్నికల అధికారి తెలిపారు.

## జీసీసీ విశ్రాంతి ఉద్యోగులపై

# ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి

- చాలీచాలని పెన్షన్‌తో కుటుంబాలు గడవలేకపోతున్నాయి
- జీసీసీ విశ్రాంతి ఉద్యోగుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సంభు వెంకటరమణ



**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 9:**

గత 30 40 సంవత్సరాల నుండి గిరిజన కార్పొరేషన్ సహకార సంస్థలో నెలకు రూ.250 బేసిక్ జీతం నుండి పనిచేసి రిటైర్మెంట్ అనంతరం ఒక్కొక్కరికి రూ.500 నుండి రూ.1500 వరకు జీతం రావడంతో విశ్రాంతి ఉద్యోగులు తమ కుటుంబాలను పోషించుకోవడానికి అనేక అవశలు ఎదుర్కొంటున్నారని గిరిజన కార్పొరేషన్ సహకార సంస్థ విశ్రాంతి ఉద్యోగుల సంగం రాష్ట్ర నాయకులు సంభు వెంకటరమణ అన్నారు. ప్రభుత్వాలు గుర్తించి గిరిజన కార్పొరేషన్ సహకార సంస్థలో పనిచేసిన విశ్రాంతి ఉద్యోగుల పై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మారుమూల లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఆదివాసి గిరిజనులకు నిత్యవసర సరుకులు అందించేందుకు విశ్రాంతి ఉద్యోగులు అనేక ఇబ్బందులు పాడి ప్రతినెల వారికి నిత్యవసర సరుకులు అందించేవారని తెలిపారు. విశ్రాంతి ఉద్యోగుల పెన్షన్ దారులు వస్తున్న జీతాలకు కుటుంబాలను గడపడానికి కూడా పడరాన్ని పాట్లు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో ఏజెన్సీ ప్రాంతాలు అయినటువంటి ఏరియాలలో ఉద్యోగాలు సక్రమంగా నిర్వర్తించి గిరిజనులకు ప్రతినెల నిత్యావసర సరుకులు అందించిన ఘనత జిసిసి విశ్రాంతి ఉద్యోగులేనని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆసరా పెన్షన్ కన్నా తక్కువగా జిసిసి విశ్రాంతి ఉద్యోగులకు రావడం పై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు ఢిల్లీ వెళ్లి సంబంధిత ఎంపీ కలిసి దేశవ్యాప్తంగా జిసిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగిందన్నారు. స్పందించిన సుప్రీంకోర్టు విశ్రాంతి ఉద్యోగులకు పదివేలకు తగ్గకుండా ప్రతినెల జీతభత్యాలు ఇవ్వాలని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. తక్షణమే ప్రభుత్వాలు గుర్తించి జిసిసి కార్పొరేషన్ లో పనిచేసే రిటైర్మెంట్ అయిన ప్రతి ఒక్కరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



## అచ్చంపేటలో కేటీఆర్ బహిరంగ సభ

# మళ్లీ వాయిదా

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) చారకొండ వెంకటేష్ అక్టోబర్ 9:**

నేడు భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన ఎన్నికల కోడ్ నేపథ్యంలో మరోసారి రాష్ట్ర పురపాలక, ఐటీ మంత్రి కేటీఆర్ అచ్చంపేట పర్యటన మరోసారి వాయిదా పడిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు తెలిపారు. మంత్రి కేటీఆర్ అచ్చంపేట పర్యటన వాయిదా పడిన సంధర్భంగా సోమవారం సాయంత్రం సభ వేదిక వద్ద మాట్లాడారు. ఈ రోజు ఎన్నికల కోడ్ వచ్చిన సందర్భంగా మంత్రి కేటీఆర్ పర్యటన వాయిదా పడిందని తిరిగి ఒకటి లేదా రెండు రోజులలో రీ షెడ్యూల్ మళ్ళీ తెలియజేస్తామని పేర్కొన్నారు. మళ్లీ కేటీఆర్‌తోనే అచ్చంపేట ప్రగతి నివేదన బహిరంగ సభను నిర్వహిస్తామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, పార్టీ కుటుంబ సభ్యులు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకే సభ వాయిదా వేసినట్లు వివరించారు. ప్రతిపక్ష నాయకుల ఆలోచనలు శవాలపై పేలాలు తినే రకంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్యనే కొట్లాటలు జరుగుతున్నాయని, ఎవరికి వారే అన్నట్లుగా ఆ పార్టీలో కొనసాగుతున్నట్లు తెలిపారు. నా చేతుల మీదుగా ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ రీ షెడ్యూల్ వెలువడిన వెంటనే ఇంకా గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసి రామ్ నాయక్, పిఎపిఎస్సి ఛైర్మెన్ జబ్బు నర్సయ్య యాదవ్, స్థానిక కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

**బామిని రఘుపతి, మెదక్, నేటి ఫోకస్‌న్యూస్-అక్టోబర్ 9:**

ఉమ్మడి మెదక్ జిల్లా బామిని రఘుపతి నేటి ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దామోదర్ రాజా నరసింహ గారి సమక్షంలో ఎక్స్ బిజెపి మండల అధ్యక్షులు సతీష్ కులకర్ణి గారు మరియు టిఆర్ఎస్ నాయకులు మండల ఆర్ఎంపీ డాక్టర్ అధ్యక్షులు వెంకటేశం గారు మాజీ వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ టెంపుల్ చైర్మన్ మానేయ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినదిటిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ డిప్యూటీ సీఎందామోదర్ రాజా నరసింహ గారి సమక్షంలో మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజయ్య రాయికోడ్ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ వీరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది

